**కథ**

# కథలు చెప్పండి...ప్లీజ్...

**"రేపు నాకు పెళ్లి తప్పదు" రమ్య ఆ మాటలంటున్నప్పుడు మొహంలో కన్పించిన దిగులూ, గొంతులో విన్పించిన భయం నాకు ఇప్పటికీ జ్ఞాపకమే.**

**"ఎందుకనీ?" అని అడిగాను ఓ పిల్లాడికిస్తోన్న హోంవర్కును పక్కనపెడుతూ.**

**"రేపు స్కూల్లో** ప్రిన్సిపాల్ మేడం చెకింగ్ చేస్తా**రట సార్.** నాకు మొన్నటి యూనిట్ టెస్ట్లో అన్నీ **తక్కువ మార్కు**లే వచ్చాయి. నిన్ననే మా పక్క **క్లాసు చెకింగ్ అయింది.** ఓ అబ్బాయిని కొడితే **గోడకు వెళ్లి** కొట్టుకుని పడిపోయాడు సార్. **అమ్మో** ఎలా కొడతారంటే...''

**ఆవిడ** కొట్టే విధానానికి పిల్లలు ఎంతగా భయప**డతారు అన్నది** రమ్య మొహం చూస్తేనే అర్థమవు**తోంది.**

**ట్యూషన్లో** పిల్లలంతా రమ్యవైపే చూస్తున్నారు.

**''హమ్మయ్య,** నేను బ్రతికిపోయాను. మా **నాన్నగారు** ఆ స్కూల్లోనే జాయిన్ చేద్దామన్నారు **ముందు.** కానీ ఫీజులెక్కువనీ జాయిన్ చేయలేదు'' **అంటున్నాడు** శెట్టి. అతడి కళ్లల్లో ఏదో మెరుపు. **అతను** గవర్నమెంటు స్కూల్లోనే చదువుతున్నాడు.

మా ట్యూషన్లో వున్న పిల్లల్లో ఎక్కువమంది ప్రైవేటు స్కూల్లో చదివేవారే. నాకు ఓ విషయం **అర్థం** కాదు.

ప్రైవేటు స్కూళ్లల్లో వందలు వందలు ఫీజులు **తోలేసి** చదివిస్తూ ఓ గంట ట్యూషన్కి తిరిగి వంద **రూపాయలు** ఇస్తారు.

**ఆ** తల్లిదండ్రులకు- వారికి ట్యూషన్ ఎందుకు అన**వసరం అని** చెప్పాలని అనిపిస్తున్నా ఆ వందరూపా**యలూ- అలాంటి** వందలే నా జీవనభృతి కాబట్టి **కిమ్మనకుండా ఊరకుండిపోతాను.**

**ట్యూషన్** వదిలేసే ముందు రమ్య మళ్లీ ఆ **విషయం గుర్తు** చేసింది.

**''రేపు** మా ప్రిన్సిపాల్ మేడమ్తో దెబ్బలు **తప్పించుకోవాలంటే** ఏదైనా మార్గం చెప్పండి సార్'' **అంది.**

''ఏముందీ, ఎగ్గొట్టడమే'' అన్నాడు శెట్టి వెనక **నుంచి.** ఆ శెట్టి ఐదో తరగతి చదువుతున్నాడు. **ఏడవ తరగతి** చదువుతున్న రమ్యకు సలహా ఇచ్చేస్థా**యికి ఎదిగిపోయాడు.**

'దెబ్బలు తప్పించుకోవడం ఎలా?' అనే **విషయం** మీదే శోధిస్తున్నట్టుగా వున్నాడు శెట్టి. **'ఈపూటే'** అంటూ ఏవేవో చెప్పేస్తున్నాడు.

**పిల్లల్లో** - 'స్కూలు పట్ల మరీ అంత భయం' పెంచుకోవటం మంచిది కాదు అనిపించి ''అయినా రమ్యా, మార్కులు తక్కువగా తెచ్చుకోవటం తప్పే కదమ్మా, అందుకే శిక్ష'' అన్నాను.

'ప్రపంచంలో ప్రతి తప్పుకూ శిక్ష వుంటుంది' నాలో నేనే అనుకున్నాను.

★★★

అవి నేను పదో తరగతి చదివే రోజులు. కష్టపడి చదవాల్సిన అవసరం కోసం టీచర్లూ, ఇంట్లో అమ్మానాన్నా ఎంతగా చెప్పినా చెవికెక్కేది కాదు. నాన్నగారు మంచి బిజినెస్ మాగ్నెట్. ఆయన వ్యాపారం లక్షల్లో. ఇంట్లో రెండు రకాల కార్లు, మోటార్ సైకిళ్లూ, నౌకర్లూ చాలా దర్జాగా వుండే వాళ్లం. క్లాసులో స్నేహితులనే వాళ్లు కూడా నా స్థాయికి తగ్గట్టుగానే వుండేవారు. స్కూలు ఎగ్గొట్టి సిన్మాలు చూడ్డం, ఆర్కే బీచ్ షికార్లు, రుషికొండ ప్రయాణాలు- కైలాసగిరి కొండ మీదకు గర్ల్ఫ్రెండ్స్నందర్నీ పిక్నిక్కి తీసుకెళ్లడం- ఇలా పదో తరగతి రెండు మూడుసార్లు డింకీ కొట్టింది. పోయిన ప్రతీసారి కష్టపడి చదవాలి, ఎలాగైనా పాసైపోవాలి' అనే దుగ్ధ రేగేది నాలో. నా క్లాస్మేట్స్ ఒక్కొక్కళ్లూ డిగ్రీలో వున్నారప్పుడు.

''డైరెక్టుగా బియ్యే చెయ్'' అన్నారు నాన్నగారు ఓరోజున చిరాగ్గా.

''సరే'' నన్నాను.

బియ్యే ఎంట్రన్సు రాశాను. ఆశ్చర్యంగా పాసయ్యాను కూడా. బియ్యే కొన్నేళ్లు ఈదేను. ఈమధ్య కాలంలో జరిగిన విపరీత పరిణామాలతో నాన్నగారి బిజినెస్ కుప్పకూలిపోయింది. ఆ షాక్ను తట్టుకోలేక ఆయన హార్ట్ పేషెంట్ అయిపోయారు. దక్షుడు లేని ఇంటికి అన్నట్టుగా ఎంత సొమ్ము ఏ రకంగా ఖర్చయిందో తెలీదు. ఉన్న కార్లూ, బంగళాలూ ఏమయ్యాయో తెలీదు. ఒక్కటొక్కటిగా మాయమైపోయాయి. నాన్నగారిని ఆ మానసిక వేదనే చంపేసింది. మా కుటుంబ ఆర్థిక స్థితి గండి తెగిపోయిన చెరువయింది.

అప్పులు తీర్చగా మిగిలిన సొమ్ముతో చెల్లెలి పెళ్లి చేసి, ఇలా ట్యూషన్లు చెప్పుకుంటూ, ఉన్న కన్నతల్లిని పోషిస్తున్నాను నేను.

ఇంత అనర్థం జరగటానికి నేనే కారణమేమో అనిపిస్తూ వుంటుంది నాకు.

సక్రమంగా చదువుకుని వున్నట్టయితే నాన్నగారి వ్యాపార వ్యవహారాల్లో కాస్త చేయూతగా నిలబడినట్టయితే- ఇంతటి విపరీతమైన తారుమారు స్థితిని అనుభవించాల్సిన అగత్యం ఉండేది కాదు కదా! అనిపిస్తుంటుంది నాకు.

చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం?

'నా డిగ్రీ సక్రమంగా పూర్తి చేసుకుని, ఏ కంప్యూటర్ కోర్సో నేర్చుకుని వుంటే ఇప్పుడు సరయిన జీవనాధారం అయ్యేది కదా' అని అనిపించింది.

చేతులు కాలాక....

తల విదిల్చాను.

''ఏమిట్రా, ఇందాకట్నుండీ ఒకటే ఆలోచన?'' అంది అమ్మ.

ఆమెను చూస్తుంటే భలే ఆశ్చర్యంగా వుంటుంది నాకు.

భర్తతో అష్టయిశ్వర్యాలు అనుభవించిన ఆమె కొడుకుతో నికృష్టమైన దరిద్రాన్ని అనుభవిస్తోంది. అప్పుడూ ఆమె పెదాలమీద చిరునవ్వే, ఇప్పుడూ పెదాల మీద చెరిగిపోని చిరునవ్వే.

''అంత హాయిగా ఎలా నవ్వగలుగుతావమ్మా నువ్వు?'' అన్నాను ఆశ్చర్యంతో.

''వెర్రి సన్నాసి'' అని నెత్తిమీద మెత్తగా మొట్టి ఇంటిలోపలికి వెళ్లిపోయింది అమ్మ.

నేను రకరకాల సమాధానాల్ని ఊహించుకున్నాను. 'నవ్వకపోతే ఏడవమంటావా మీ నాన్న నిర్వాకాన్ని తలుచుకుని... ఎలా వుండేదాన్ని ఇలా అయిపోయింది బ్రతుకు అంటూ ఏడుస్తూ కూచోమంటావా?' అంటుందేమో అమ్మ అనుకున్నాను.

''ఇంద కాఫీ తీసుకో'' అమ్మ పిలవటంతో ఈ లోకంలోకొచ్చాను.

''కాఫీ పొడి అయిపోయిందన్నావ్ ఉదయాన''

''మధ్యాహ్నం పక్కింటి రమణమ్మగారు జాకెట్కి కుట్లు వేయించుకుని, ఐదు రూపాయలిచ్చారు''

ఆ ఐదు రూపాయల్తో కాఫీపొడి కొనేసిందన్నమాట.

నేను నెలకు ట్యూషను మీద వెయ్యికి పైగానే సంపాదిస్తుంటాను. వెయ్యి లోపే అమ్మ చేతిలో పెడతాను. మిగిలినవి నా ఖర్చులు. నా పూర్వాశ్రమంలో నా స్నేహితుల్ని, నా పాత జీవితాన్ని గుర్తుచేసుకోటానికి నెలలో ఓ రెండు రోజులైనా ఖుషీగా గడపటానికి నేను ఓ ఐదారు వందలు మిగలేసుకుంటాను. స్వార్థమే... వ్యసనం అయిపోయిన స్వార్థం.

సడెన్గా మా అమ్మ మొహం పైన చిర్నవ్వు ఎప్పుడూ ఎందుకు వుంటుందో నాకు అర్థమైంది.

ఆమె ఏ విషయానికీ నటించదు. వచ్చిన రెండు

రూపాయలూ కుటుంబం కోసమే ఖర్చుపెట్టాలి అనే నిస్వార్థమే ఆవిడ మొహంలో నిర్మలమైన చిర్నవ్వు.

నాకూ ఆ నిర్మలత్వాన్ని చ్చుకోవాలని వుంటుంది.

ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ వుంటాను. కానీ జేబులో ట్యూషన్ జీతం పడ నాలిక పిడచ కట్టేస్తుంది. స్నేహితులు రకరకా మాయామో హన రూపాలతో పిలుస్తూ వుంటా . మెదడులో నా జ్ఞాపకాల పొరలు నిద్ర లేస్తాయి. ననుభవించిన గత వైభవం స్ఫురణకొచ్చి నేను ఆ ధను తట్టుకో లేక, బ్రాందీతోనో విస్కీతోనో నా ధను కలిపేసు కుని గుటకలు వేసి మింగేస్తాను.

ఓసారి నేనలా నా బాధను మర్చి టానికి స్నేహి తులతో గడపడానికి వెళ్లిపోయిన తి- అమ్మకు గుండెనొప్పి వచ్చింది. పిలిస్తే మను లెవరూ పలక లేదేమో, కొడుకే పట్టించుకోనప్ప కు- చుట్టుప క్కల వాళ్లు ఎలా పట్టించుకుంట ? ఉదయం ఇంటికి వచ్చేసరికి అమ్మ చచ్చి యింది. నా తప్పుకు నాకే శిక్ష... ఒంటరితనం!

ఒంటరితనం నన్ను మరీ భయ డుతూ నాతో మిగిలిపోయింది.

★ ★ ★

''ఏం రమ్యా! మీ ప్రిన్సిపాల్ డం కొట్టారా నిన్ను?'' మర్నాడు ట్యూషన్లో రవ ు అడిగాను.

ఆ అమ్మాయి ఏమీ చెప్పకు ా నిశ్శబ్దంగా వుండిపోయిందిగానీ, ఆ అమ్మా ు క్లాస్‌మేట్ మరో అబ్బాయి చెప్పాడు- ''ర ్య కారణంగా ఇవాళ మా స్కూల్లో చాలామందికి బ్బలు తప్పిపో యాయి సార్'' అని.

''అదెలా?'' అని అడిగాను.


''ప్రిన్సిపాల్ మేడం క్లాస్‌లోకి అడుగుపెట్టిన వెంటనే మొదటగా రమ్యనే నిలబెట్ట ు సార్. రమ్య ప్రోగ్రెస్ మరీ వీక్‌గా వుంది. రమ్య యపడుతూనే నిలబడింది. అటొకటీ, ఇటొకటీ రెండు లెంప కాయలు...'' ఆ కుర్రాడు చెప్తుం నే మధ్యలోనే అందుకుంది రమ్య...

''కళ్లు తిరిగినట్టు నటిస్తూ ిడిపోయాను సార్. అంతే, ప్రిన్సిపాల్ మేడం భ ిడిపోయింది. నానా హడావిడీ చేసేసింది. తను త్యేకంగా ఉప యోగించే వాటర్ బాటిల్ తెప్పిం దాన్తో ఆవిడ స్వయంగా మొహం కడిగింది'' మ్య గొప్పగా చెపుతూ వుంటే నాకు ఏదోలా వుం

ఆ అమ్మాయి దెబ్బలు త ంచుకోటానికి నటించింది- అనే వాస్తవం నాకు అ త్వరగా జీర్ణం కాలేదు. 'ఇంత చిన్న వయసులోనే టనా?' అను కున్నాను.

''అది తప్పు కదా రమ్యా! ను తప్పు చేసి నప్పుడు నీకు శిక్ష తప్పదు'' నా జీ ంలో నేను ఏర్పరచుకున్న వేదాంతాన్ని ఆమెకూ చెప్పాను.

''ఆవిడ అంత రాక్షసంగా కొడతారు సార్. అందుకే అలా నటించాల్సి వచ్చింది. ఆవిడ అలా కొట్టకుండా 'రేపటికి చదివి అప్పచెప్పండి' అనే చాన్స్ కూడా ఇవ్వరు. కాళ్లావేళ్లా ఎంత బతిమిలాడినా శాడిస్ట్‌లా 'కొట్టటం' అనుకుంటే 'కొట్టి తీరాల్సిందే' అని చావచితక్కొడతారు సార్''



ప్రిన్సిపాల్ మేడమ్ కొట్టటం వల్లే తను నటించాల్సి వచ్చింది అన్న పాయింట్‌ను రమ్య మరీ సమర్థించుకుంటోంది.

నాకు వేరే మాటలు దొరకలేదు. ''సరే, సరే హోంవర్క్ తియ్యండి'' అన్నాను, మరేం జవాబూ చెప్పలేక.

ట్యూషన్ అయిపోయింది.

రోడ్డుమీద నడుచుకుంటూ వెళుతున్నాను. ఇంతలో పక్కగా స్కూటర్ ఆగింది నా పేరుపెట్టి పిలుస్తూ. ''ఇంటికేనా?'' అంటున్నాడాయన... రమ్య తండ్రి.

స్కూటర్ వెనగ్గా కూర్చున్నాను. రమ్య విషయం ఆ తండ్రికి తెలియచేయటం బాధ్యత అనిపించింది. స్కూల్లో జరిగిన విషయమంతా విన్నది విన్నట్టుగా చెప్పాను. ''మీరు కాస్త మందలించాలి'' అన్నాను స్కూటర్ దిగుతూ.

''ఈరోజుల్లో ఆ నటన తప్పనిసరేనేమో మాష్టారూ'' అన్నాడాయన ఆశ్చర్యపోయాను.

ఆయన చెప్పసాగాడు-

''మా షాపు ముందు ఓ కూరగాయలమ్మి చిన్న తట్టతో కూరగాయలు తెచ్చి పెట్టుకునేది మొదట్లో. పోనీలే అని ఊరుకున్నాను. ఇప్పుడు ఏకంగా తోపుడు బండిని షాపుకి అడ్డంగా పెట్టడం మొదలుపెట్టింది. దాంతో మొన్న కోపం వచ్చి ఆ బండిని గట్టిగా నెట్టేశాను. అంతే, ఆ కూరగాయలమ్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లిపోయింది జాకెట్టదీ చించేసుకుని. అక్కణ్ణించి విడిపించుకుని వచ్చేసరికి ఓ వెయ్యి రూపాయలు క్షవరం... ఈరోజుల్లో నటన చాలా అవసరం...'' అంటున్నాడాయన.

నేను ముందుకు కదిలాను.

నాకు తల చిట్లిపోతున్నట్టుగా వుంది. నేను నా జీవితంలో నటించటం వల్ల చాలా కోల్పోయానని అనుకుంటాను. బాగా చదువుతున్నానని ఇంట్లో వాళ్ల ముందు నటించి పదో తరగతినీ, ఫెయిలయ్యాక నాపైన నాకున్న నమ్మకాన్నీ...

స్నేహితులతో కంబైన్డ్ స్టడీస్ కోసం అని నటించడం వల్ల అనేక అలవాట్లు నేర్చుకుని జీవితాన్నీ... నా భవిష్యత్తునీ... చివరకు అమ్మనీ... ఇదంతా నా 'నటన' కారణంగానే జరిగిందని నా నమ్మకం.

మరి రమ్య తండ్రి ఇలా అంటాడేమిటి?

నటన అవసరమా? నటించటం అనేది జీవితంలో ఒక భాగమా? జీవించటం అంటేనే నటించటమా? నటించకపోతే బ్రతకటమనేది దుస్సాధ్యమా?

బదులు చెప్పండి... ప్లీజ్...

## నందచైతన్య

*